## బ్రహ్మకుమారీల విశ్వశాంతి పాదయాత్ర

విశాలాంధ్ర - పెందుర్తి : ప్రజాపిత బ్రహ్మ కుమారిలు చేపట్టిన విశ్వశాంతి పాదయాత్ర పెందుర్తి మండలం పురుషోత్త పురం గ్రామంలో ముగింపు కార్యక్రమం శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఎంపీపీ కాలనీ నుండి బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో పురుషోత్త పురం గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించి, బ్రహ్మకుమారిస్ సమాజానికి చేసిన సేవలు వివరించారు. కార్యక్రమంలో పి.జ్యోతి, పివిఆర్ మూర్తి, పి. సత్యనారాయణ, డాక్టర్ రవికుమార్, పురుషోత్త పురం గ్రామం రాజయోగి బ్రహ్మకుమారిస్ ప్రతినిధులు బికే దేవకి దేవి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ, సీపీఐ సీనియర్ నేత కామ్రేడ్ అల్లు బాబురావు మృతి

## కార్మిక వర్గానికి తీరని లోటు : చిట్టివలస లేబర్ యూనియన్ అధ్యక్షులు పడాల రమణ సంతాపం

విశాలాంధ్ర - తగరపువలస : కామ్రేడ్ అల్లుబాబురావు శుక్రవారం నాడు అనారోగ్యంతో మరణించారు. చిట్టివలస లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యత వహిస్తూ జూట్ యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పైన అనేక దశాబ్దాల పాటు అలుపెరగని పోరాటాలు చేసిన కామ్రేడ్ బాబురావు భౌతికంగా దూరం కావడం తీవ్ర విచార కరమని వారిమృతికి సంతాపం తెలిపి కుటుంబానికి స్థానిక కార్మికులు లేబర్ యూనియన్ అధ్యక్షులు పడాల రమణ సంతాపం ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. భారత కమ్యూనిస్టు పార్టీ నగర కార్యవర్గ సభ్యులుగా, విశాఖ జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులుగా, వృద్ధాప్యం అనారోగ్యం వెంటాడుతున్న నేటికి కూడా నిరంతరం సీపీఐ పార్టీ ఏఐటియుసి కార్యక్రమాలలో ఉత్సాహంగా తన వాగ్ధాటితో ఉపన్యాసాలతో అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారు. చివరిగా గత వారం రోజులు క్రితం విశాఖ పట్నంలోని జెసిఎల్ కార్యాలయంలో చిట్యాల జ్యూట్ మిల్లు యాజమాన్యం ఇతర కార్మిక సంఘాల సమావేశంలో కార్మికులకు రావలసిన వేతన బకాయిలపై ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కార్మిక పక్షాన నిలబడి కార్మిక వర్గ పక్షపాతి కామ్రేడ్ బాబురావు అన్నారు ఈ మధ్యకాలంలో కొద్దిగా అనారోగ్యానికి గురి అవుతూ వస్తున్నారు శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు చిట్టి వలస ఎన్నారై హాస్పిటల్లో మరణించారు. వారి మృతదేహం అంత్యక్రియలు ఈ రోజు ఉదయం ఎనిమిది గంటలకు తగరపువలస మిల్లు క్వార్టర్స్ వద్ద ఉన్న వారి నివాసం నుంచి ప్రారంభమవుతాయని పడాల రమణ తెలియజేసారు.

## అనధికార నిర్మాణం కూల్చివేత

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ విరాట్ నగర్ ప్రధాన రహదారిలో దేవస్థానం అధికారులు అనధికార నిర్మాణం కులగొట్టారు. ఎన్నో ఏళ్ళ నుండి దేవస్థానం స్థలంలో కేవలం స్లాబ్ వేసి ఉన్న దుకాణ సముదాయం అసంపూర్తి గా ఉండేది. కానీ ఇటీవల ఎవరి అనుమతితో నిర్మించారో కానీ చక చక రాత్రుల్లో నిర్మాణం పూర్తి కనిచ్చేసారు. కొన్ని పత్రికల్లో వార్తలు రావడంతో ఈ. ఓ, ఎస్.డి.సి, ఏ. ఈ. ఓ ఆదేశాల మేరకు సూపరిండెంట్ కె.రమణ భూ పరిరక్షణ విభాగం బృందంతో గోడలు కూల గొట్టారు.

## పదవీ విరమణ సిబ్బందికి ఘన వీడ్కోలు

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన సిబ్బందికి వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సభలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన 1. శ్రీ ఏ.శివ, ఆఫీసు సుపరెండెంట్, 2. శ్రీ ఎం.చిలుకు, ఏ.ఆర్.ఎస్.ఐ, 3.శ్రీ . ప్రసాద్, ఏ.ఎస్.ఐ, 4. శ్రీజి.వెంకట రామన్, ఏ.ఎస్.ఐ, 5. శ్రీ ఎం.ఎంనాయుడు, ఏ.ఎస్.ఐ, 6. శ్రీ వి.కుమార స్వామి, ఏ.ఎస్.ఐ, 7. శ్రీ బి.మొహంతి, ఏ.ఆర్.హెచ్.సి. తదితరును వారి కుటంబ సభ్యులు మరియు పోలీసు అధికారుల సమక్షంలో శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన సిబ్బంది సేవలను కొనియాడారు. వారు పోలీస్ శాఖలో 40 ఏళ్ళకు పైగా సుదీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు వారు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించారని, పోలీసు శాఖకు మంచి పేరు తెచ్చారని అన్నారు. వారి అనుభవం, జ్ఞానం పోలీసు శాఖకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్లు, డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది తమ అనుభవాలను, జ్ఞాపకాలను పంచుకున్నారు.

## సింహాద్రి నాధుని ఖజానాకు రూ.64.83 లక్షలు

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి ఖజానాకు బహిరంగ వేలం ద్వారా రూ.64.83 లక్షలు లభించింది. కొండపైన కొబ్బరి కాయలు పూజా సామాగ్రి అమ్ముకొనుటకు రూ.63 లక్షలు, గంగసాని అగ్రహారం ఫలసాయం తోటల వలన రూ.1.13 లక్షలు, శ్రీనివసనగర్ ఫలసాయం తోటల వలన రూ.70వేలు లభించినట్లు సంబంధిత విభాగం ఏ. ఈ. ఓ ఆనంద్ కుమార్, పర్యవేక్షణ అధికారి ప్రసన్న లక్ష్మీ, జిల్లా దేవదాయ శాఖ అధికారి శ్రీధర్ తెలిపారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

### మాలతాంబ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా సైన్స్-డే వేడుకలు

విశాలాంధ్ర - పీఎం పాలెం : కార్ షెడ్ కూడలి,అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం చేరువలో గల మాలతాంబ విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆవిష్కరించిన వైజ్ఞానిక ప్రదర్శ నలు తల్లిదండ్రులను, సందర్శకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సైన్స్ పై అవగాహన పెంచడం ద్వారా విద్యార్థులు మూఢత్వం వీడి, విజ్ఞా నం వైపు అడుగులు వేయగలరని, భారతరత్న విజ్ఞాన రంగంలో ఏకైక నోబుల్ బహుమతి విజేత బిచంద్రశేఖర వేంకట రామన్‌బి పరిశోధన ఫలిత ఆవిష్కృతి, రోమన్ ఎఫెక్ట్ గా ప్రపంచంచే గుర్తింపబడిన రోజు ఫిబ్రవరి 28న, భారత ప్రభుత్వం జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించిందని బిఎన్.ఐ.ఎఫ్.ఎస్.విద్యా సంస్థల అధినేత సునీల్ మహంతిబి అన్నారు. భౌతిక, రసాయనిక, ఖగోళ, జీవ విజ్ఞానాన్ని విద్యార్థినీ విద్యార్థులు... ప్రయోగాలు, వాటి ఆవిష్కరణలను చేసి చూపించారు.విద్యార్థులు ఆద్యంతం కేరింతల కొడుతూ విజ్ఞాన అద్భుతాలను ఆశ్చర్యంతో వీక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల జి.ఎం. జివిఆర్ కృష్ణ, ప్రిన్సిపాల్ బి.శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహమ్మద్ నజీర్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ముస్లిం మైనారిటీ ఎంఎల్‌సి సీటును ఉత్తరాంధ్ర ముస్లిం నేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ కు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విశాఖలో ముస్లింలు ప్రదర్శన చేపట్టారు. శుక్రవారం జుమా నమాజ్ అనంతరం జగదాంబ జంక్షన్ వద్ద గల మక్కా మసీదు వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో బ్యానర్లు, ప్లే కార్డులు పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు.నజీర్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మక్కా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి మునీర్ మాట్లా డుతూ విశాఖ జిల్లా జనాభాలో రెండో స్థానంలో ఉన్న ముస్లింల కు చట్టసభలలో సరైన ప్రాతినిధ్యం ప్రధాన రాజకీయ పార్టీలు కల్పించక పోవడం వల్ల ముస్లింలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ముస్లింల సమస్యల పరిష్కరం కోసం చిత్తశుద్ధితో పాటు పడుతున్న ఎండి నజీర్ కు ఎమ్మెల్సీ సీటు కేటాయించలని, ముస్లింలకు రంజాన్‌లో ఇచ్చే తోఫాగా ఎమ్మెల్సీ సీటును ఇవ్వాలని కూటమి ప్రభు త్వాన్ని కోరారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు చిరాగ్ అలీ, సైఫుద్దీన్ మాలిక్, సయ్యద్ గౌస్, నూర్ అహ్మద్ తదితరులతోపాటు వివిధ మండలకు చెందిన ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రంపాలెం జాతర గట్టు

### శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర - కొమ్మాది : మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి మాఘ మాసం కృష్ణ పక్షం అమావాస్య తత్కాల ఫాల్గుణ మాసం శుక్ల పక్షం పాఢ్యమి శుక్రవారం సందర్భంగా నిత్య అర్చనలతో పూజా కార్యక్రమాలు ప్రారంబించి ప్రత్యేక కుంకు మార్చనలు, పుష్పార్చనలు మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, హరి చరణ్ తదితరులు జరివించి నీరాజన మంత్రపుష్పం అమ్మవారికి సమర్పించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు, శుక్రవారం అమ్మవారి రోజు కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు జరిపి అమ్మవారిని దర్శించుకొని వసుపు కుంకుమలు సమర్పించి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు, ఈ సందర్భంగా మిధిలాపురి ఉడాకోలని వాస్తవ్యులు శ్రీనివాసన్ , ఈషో కుటుంబ సభ్యుల సహకారముతో ఏర్పాటు చేసిన దద్ధోజనం ప్రసాదమును అమ్మవారికి సమర్పించి అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు, సాయంత్రం వేళ శ్రీదుర్గాలమ్మ అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, జలాభిషేకం చేసి ప్రత్యేకంగా అలకరణ చేసి కుంకుమార్చనలు పుష్పార్చనలు చేసి నీరాజనం మంత్రపుష్పం సమర్పించి అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిల్లా రాజు, బోగవిల్లి రాము, పిల్లా రమణ, పొట్నూరి హరికృష్ణ, పిల్లా సన్యాసిరావు, మరుపిల్లి ఆనంద్, కేసనకుర్తి అప్పారావు, గ్రామ పెద్దలు పీస రామారావు, జగుపిల్లి నాని, ముఖ్య సభ్యులు పిల్లా పోతరాజు, పిల్లా అప్పన్న, పిల్లా దుర్గా ప్రసాద్, యస్. శ్రీను, పి.రాంబాబు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ్‌లో వైభవంగా సైన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎక్స్పో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగిందని ప్రిన్సిపాల్ ఎన్ ఈ ఫ్లోరా తెలియజేశారు. సైన్స్ డే వేడుకల్లో వివిధ గ్రూపులు చదువుతున్న ఆదర్శ్ విద్యార్థులు వారి మేధోశక్తితో సైన్స్ ఎక్స్పెరిమెంట్స్ తో 33 ప్రాజెక్టులు చేసి విజిటర్స్ నీ ఆకట్టుకున్నారని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజు తెలిపారు. కరస్పాండెంట్ టి.థియోఫిలస్ మాట్లాడుతూ ఈ ఎక్స్పో ను 300 మంది తిలకించి, 130 మంది ఉచిత డెంటల్ చెక్ అప్ చేసుకున్నారని తెలిపారు. స్కూల్ విద్యార్థులు, ఈ సాంకేతిక ఎగ్జిబిషన్ ని తిలకించారు. ఈ సైన్స్ ఎక్స్పోలో ఆదర్శ్ విద్యార్థుల ప్రజెంటేషన్, ఎక్స్పెరిమెంట్స్ లను అభినంది ంచారు. కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా ఏఎస్ రాజా రాజా బ్లడ్ బ్యాంక్ క్యాంప్ మేనేజర్ గీతా విశ్వనాథ్, హెచ్ ఆర్ మేనేజర్ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని సైన్స్ ఎక్స్పో విజేతలకుబహుమతులు ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారని రవి బాబు తెలిపారు. ఆదర్శ్ సైన్స్ ఎక్స్పో కు ఫిజిక్స్ లెక్చరర్ రమ్య కన్వీనర్ గా వ్యవహరించగా ఎన్ఎస్ఎస్ 3 యూనిట్స్ కోర్డినేటర్లు మంజుల, సంధ్యారాణి, ప్రదీప్, సింహాచలం ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది భాగస్వామ్యం అయ్యారు.

## బడ్జెట్లో సూపర్ సిక్స్ పథకాలతో పాటు

### భవిష్యత్తు అవసరాలకు పెద్దపీట : ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర - పెందుర్తి : రాష్ట్ర అసెంబ్లీలో 2025-2026 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సూపర్ సిక్స్ పథకాలకు నిధుల కేటాయింపులతో మొదలుపెట్టి చేసిన వాగ్దానాలకే కాకుండా భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఆయా రంగాలకు భారీ స్థాయిలో నిధులు కేటాయించడం హర్షదాయకమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పేర్కొన్నారు. ప్రత్యేకించి ఆక్వా రంగ రైతులకు విద్యుత్ యూనిటుకు 1.5 తగ్గించుట వ్యవసాయ రంగానికి, టూరిజం రంగానికి ప్రత్యేకించి ఇరిగేషన్ మరియు గ్రామీణాభివృద్ధి రంగానికి భారీగా నిధులు కేటాయించడం. రైతులు, మహిళలు ,యువత అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహద పడే ఈ ప్రజారంజక బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.

## వైభోపేతంగా నిత్య కళ్యాణం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచ రాత్రగ మశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యా హవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణ ధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియ లను కమనీయంగా జరిపించారు. మంత్ర పుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచ నాలు, శేషవ స్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరము స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## స్ట్రాంగ్ రూమ్‌లో బ్యాలెట్ బాక్సులు భద్రం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వినియోగించిన బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు. ఉత్తరాంధ్ర పరిధిలోని ఆరు జిల్లాల నుంచి వచ్చిన ఓటర్లు వేసిన బ్యాలెట్ పేపర్లలో కూడిన బాక్సులు గురువారం రాత్రికి ఏయూలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్ వద్దకు చేరుకోగా వాటిని పరిశీలించి స్థానిక అధికారులు స్వీకరించారు. అనం తరం వాటిని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. బ్యాలెట్ పేపర్లలో కూడిన బాక్సులను భద్రపరిచిన గదులకు అభ్యర్థుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి సీలు వేశారు. ఎన్నికల కమిషన్ పేర్కొన్న అన్ని రకాల నింబంధనల్ని పాటించి సంబంధిత ప్రక్రియలను పూర్తి చేసారు. మరలా వాటిని మార్చి 03వ తేదీన అభ్యర్థుల సమక్షంలో తెరవనున్నారు.

## నేటి నుండి వెంకటాద్రిపై మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతిగా భాషిల్లుతున్న పెందుర్తి వెంకటాద్రి క్షేత్రంలో పాల్గున మాసం శుద్ధ పాడ్యమి శనివారం నుండి లక్ష్మీఅమ్మ వారి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు, కార్యనిర్వాహణాధికారి నీలిమ తెలియజేశారు.

## ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సేవలందించాలి

### జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్

విశాలంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందే సేవలను మరింత మెరుగుపరచాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ వీసీ హాలులో వారితో సమావేశమైన ఆయన వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఉచిత గ్యాస్, రేషన్ బియ్యం పంపిణీ, తూనికలు, కొలతలు ఇతర ప్రమాణాలు పాటించే క్రమంలో జాగ్రత్తలు వహించాలని చెప్పారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు. గోదాముల నుంచి రేషన్ దుకాణాలకు సరఫరా చేసే బియ్యం బరువు విషయంలో లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండీయూ వాహనాల ద్వారా సరుకులు సకాలంలో అందించాలని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సివిల్ సప్లై అధికారి కళ్యాణి, సివిల్ సప్లై డీఎం శ్రీలత ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

విశాలాంధ్ర - తగరపువలస : స్థానిక ఒకటవ వార్డు, జివియంసి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ఉపాధ్యాయులు,విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.1928లో ఫిబ్రవరి 28న సర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్టు ను కనుగొన్న సంద ర్భాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకొంటారని తెలియజేశారు.రామన్ ఎఫెక్టు అంటే పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింపచేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది. ఈ దృగ్విషయాన్ని బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించారని ఉపాధ్యాయులు తెలిపారు. సర్ సి.వి రామన్ ఒక సందర్భంలో విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగశాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి' అన్న మాటలు నేటికి ఆలోచింపచేసేలాగా ఉన్నాయని తెలిపారు. అతని సేవలు గుర్తించి 1954 లో భారత ప్రభుత్వం అతనిని భారతరత్న పురస్కారంతో సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## తాటితూరు పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తగరపువలస : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తాటితూరు నందు జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సన్యాసినాయుడు సీవీ రామన్ చిత్ర పఠానికి పూలమాల వేసి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ 1928లో ఫిబ్రవరి 28న సివి రామన్ గారు రామన్ ఎఫెక్టును కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ఫిబ్రవరి 28వ తారీఖును జాతీయ విజ్ఞాన దినోత్సవంగా (నేషనల్ సైన్స్ డే) జరుపుకొంటారు అని చెబుతూ పిల్లలకు నిజ జీవితంలో సైన్సు యొక్క ఉపయోగాలను చెప్పడం జరిగింది. అలాగే సి.వి రామన్ గారు భారత్ నుండే కాదు ఆసియా ఖండం నుండి మొదట నోబుల్ ప్రైజ్ పొందిన మొదట వ్యక్తి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోతురాజు గారు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర - కొమ్మాది : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చంద్రంపాలెం నందు జిల్లా విద్యా శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర మరియు సాంకేతిక మండలి, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన 150 సైన్స్ ప్రాజెక్టు లను ప్రదర్శించడం జరిగినది అనంతరం సర్ సి.వి.రామన్ భారత దేశంలో సైన్స్ వ్యాప్తికి చేసిన కృషిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.జె.చంద్రశేఖర్రావు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సమగ్ర శిక్ష అభియాన్, పి.దేముడుబాబు సీఎంఓ, పి.రాజారావు కోర్డినేటర్, జి.రవి, విద్య కమిటీ చైర్మన్ జి.అచ్చుతారావు, సభ్యులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రగతికి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

## డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ.. ఔత్సాహికులకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. అన్ని రకాల సాంకేతిక అంశాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా గతంలోని అజెండా అంశాలపై తీసుకున్న చర్యల గురించి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. ఆదిశేషు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**వాహనాల పార్కింగ్‌కు, ఆర్టీసీ బస్సులు నడిపేందుకు చర్యలు**

సమావేశంలో భాగంగా ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు ఆటోనగర్, ఐటీ హిల్స్ వద్ద కావల్సిన సదుపాయాలపై కలెక్టరుకు నివేదించారు. ఆటోనగర్ లో వాహనాల పార్కింగ్ కు చాలా ఇబ్బంది అవుతుందని, బయట నుంచి ప్రయివేటు వాహనాలు వచ్చేస్తున్నాయని వాటిని తనిఖీ చేసేందుకు పోలీస్ సాయంతో చెక్ పోస్టులు పెట్టాలని, అదనపు పార్కింగ్ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ చర్యలు చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల కోసం పోలీస్ అధికారులకు లేఖ రాయాలని పరిశ్రమల శాఖ అధికారికి సూచించారు. ఆటోనగర్, ఐటి హిల్స్ ప్రాంతాలకు ఉద్యోగులు చేరుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు నడపాలని ఆర్టీసీ ఆర్.ఎం.ను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, ఐలా ప్రతినిధులు, పారిశ్రామకవేత్తలు, ఇతర విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ జోన్ 2లో అరకోటి ఆస్తిపన్ను వసూలు

విశాలాంధ్ర - పిఎం పాలెం : ఆస్తిపండు వస్తువులలో మధురవాడ జోన్ చక చక పని చేస్తుంది. రెవెన్యూ విభాగం అధికారులు పన్ను బకాయిలను వసూలు చేయడంలో ప్రత్యేకత చూపించి పెద్ద మొత్తంలో ఉన్న పనులను వసూలు చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం జోన్ 2 జీవీఎంసీ పరిధిలో రెవెన్యూ టాక్స్ విభాగం ఖజానాకి అరకోటి ఆదాయం చేకూరింది. పాత ఆరో వార్డు ఎండాడ గ్రామానికి చెందిన ఎంకే బిల్డర్స్ వారు వివిఎల్‌టి అమౌంట్ జీవీఎంసీకి పన్ను రూపంలో చెల్లించారు. ఇందులో రెవెన్యూ విభాగానికి చెందిన అసిస్టెంట్ కమిషనర్ రామనారాయణ, ఆర్ఐ సుభాను, ఎడ్మిన్ రాజు, జోనల్ కమిషనర్ కనకమాలక్ష్మి సమక్షంలో సమక్షంలో డిసిఆర్ సత్తార్ శ్రీనివాస్ రావుకి చెక్కు రూపంలో అందజేశారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన అదనపు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ కమ్ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్, గాజువాక
E.A 14/2019 in E.P 118/2015 in O.S 237/2009
బిట్వీన్
శ్రీమతి కర్రి సుజాత... క్లయిమ్ పిటీషనర్/పిటీషనర్
మరియు
తమ్మారెడ్డి రామమోహన్‌రావు...డిక్రీ హోల్డర్/ప్రతివాది నెం.1
మరియు
కంతి మహంతి కాకోలి వగైరాలు... జడ్జిమెంట్ డెబ్టర్/ప్రతివాది నెం.2 to 4
ప్రతివాదులకు నోటీసులు
1.కంతి మహంతి కాకోలి W/o లేటు జోసఫ్ రవికుమార్, ఫ్లాట్ నెం.404 శ్రీనిధి కోహినూర్, ఫేజ్ -7, కూర్మన్నపాలెం, విశాఖపట్నం.
2.కంతి మహంతి దీప్తి గ్రేస్, D/o లేటు జోసఫ్ రవికుమార్, ఫ్లాట్ నెం.404, శ్రీనిధి కోహినూర్, ఫేజ్ -7, కూర్మన్నపాలెం, విశాఖపట్నం.
3.కంతి మహంతి రోనీ కుమార్ S/o లేటు జోసఫ్ రవికుమార్, ఫ్లాట్ నెం.404, శ్రీనిధి కోహినూర్, ఫేజ్-7, కూర్మన్నపాలెం, విశాఖపట్నం.
పై క్లయిమ్ పిటీషనర్ మీ మీదన పైన వివరించిన వ్యాజ్యము తెలిపినందున సదరు దావాకు మీరు ప్రతివాదులుగా ప్రత్యుత్తరము తెలియపరుచటకు తేది.11-03-2025 తారీఖున ఉ,,10:30 గంటలకు స్వతహాగా లేక సరియైన భోగట్టా ఇవ్వబడిన వకీలుగారి ద్వారా ఈ కోర్టులో హాజరు అయ్యేటట్లు ఇందువలన మీకు ఆజ్ఞాపించడం అయినది. పైన చెప్పబడిన దినమున మీరు హాజరు కానిచో మీకు పై కేసులో వాదన లేదని భావించి మీ పరోక్షముగా పై వ్యాజ్యమున విమర్శన చేసి తీర్మానించుట జరుగునని తెలియజేయడం అయినది.
వాయిదా తేది 11-03-2025
పిటీషనర్ తరపున న్యాయవాది
ఎ.వి లెనిన్, అడ్వకేట్,
హౌస్ నెం.26-49-2/2 రోడ్డు నెం.ఇ
చైతన్య నగర్, గాజువాక, విశాఖపట్నం
9666108999

## వీఈఆర్‌లో మౌలిక సదుపాయాలపై చర్చ

విశాలాంధ్ర - విశాఖ : విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (విఈఆర్) పరిధిలోని జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, భవిష్యత్తులో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అల్లూరి, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, మన్యం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల కలెక్టర్లతో పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ అమరావతి నుంచి వర్చువల్ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. వీఎంఆర్డీఏ కార్యాలయం నుంచి ఈ సమావేశంలో నీతి ఆయోగ్ పథక సంచాలకులు పార్థసారథి, విశ్రాంత ఐఏఎస్ అధికారి కిషోర్, వీఎంఆర్డీఏ ఎంసీ కె.ఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.

# చేసిన సేవలే ఉద్యోగికి గుర్తింపునిస్తాయి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖ పట్నం : సమాజంలో ఎంతో పవిత్రమైన వైద్య వృత్తిలో రోగులకు అందించిన సేవలే పదవీ విరమణ అనంతరం ఆయా వైద్యునికి మంచి పేరు, ప్రఖ్యాతలు తెచ్చిపెడతాయని కేజీహెచ్ సూపర్డెంట్ డాక్టర్ పి. శివానంద అన్నారు. శుక్రవారం ఆస్పత్రి ఎథిక్స్ గ్యాలరీలో నిర్వహించిన సీనియర్ వైద్యులు, ఆర్ఎంఓ డాక్టర్ ధవళ భాస్కరరావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం పరిపాలన విభాగం, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ డాక్టర్ పి. శివానంద్ మాట్లాడుతూ కేజీహెచ్ అభివృద్ధిలో డాక్టర్ దవల భాస్కర్ రావు అందించిన సేవలు మరువలేనిమన్నారు. డిప్యూటీ కలెక్టర్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ బివి రమణ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలోనీ పలు విభాగాల్లో కీలక పదవుల్లో పనిచేసిన డాక్టర్ దావల భాస్కరరావు సేవలు ప్రశంసనీయమన్నారు. అంచెలంచెలుగా ఎదిగి నేడు ఉన్నత స్థానంలో పదవి విరమణ చెందడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన డాక్టర్ ధవల భాస్కరరావు దంపతులను సూపర్డెంట్ తో పాటు, సీనియర్ వైద్యులు, ఆసుపత్రి ఆడ్మినిస్ట్రేటర్,డిప్యూటీ సూపర్డెంట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ బివి రమణ, డిప్యూటీ సూపర్డెంట్లు డాక్టర్ వాసవిలత, డాక్టర్ రాధాకృష్ణ, డిసిఎస్ఆర్ఎంఓ డాక్టర్ మెహర్,ఏ ఆర్ఎం ఓ డాక్టర్ రాజేష్, చీఫ్ డైటీషియన్ రమణమూర్తి,కేజీహెచ్ ఏడి సుమతి, విమ్స్ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాస్ కుమార్, మేనేజర్ సత్యనారాయణ, ఎమ్మార్వో పీఎం జవహర్లాల్, అకౌంటెంట్ వెంకటలక్ష్మి,నర్సింగ్ సూపర్డెంట్లు పద్మావతి,కల్పనామౌళి, స్వర్ణలత, ఏపీ నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు టి. గంగాభవాని, కార్యదర్శి జివిఎస్ వరలక్ష్మి తో పాటు పలువురు విభాగాలకు చెందిన వైద్యులు, హెడ్ నర్సులు, ఇతర మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీహెచ్ ప్రసూతి వార్డును సందర్శించిన ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : కెజిహెచ్ ప్రసూతి విభాగంలో ఇద్దరు పిల్లల తారుమారుపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు తక్షణ నివేదికను అందించా ల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. శుక్రవారం కింగ్ జార్జి ఆసుపత్రి లోని ప్రసూతి వార్డును సందర్శించి సంభందిత ఆడ, మగ పిల్లల ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసు కున్నారు. అలాగే ఇద్దరు తల్లులు, వారి కుటుంబ సభ్యులతో వేర్వేరుగా మాట్లాడారు, అనుమానాలు ఏమైనా వ్యక్తపరుస్తున్నారా, తమ కమిషన్ కు ఫిర్యాదులను ఏమైనా అందిస్తారా అని అడిగారు,అనంతరం సీతారాం మాట్లాడుతూ ఆసువత్రిలో పిల్లలు తారుమారు జరిగిందన్న వార్త పత్రికల్లో,సోషల్ మీడియాలో వస్తుండడంపై విచారం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు, దీంట్లో వైద్యాధికారులు నిర్లక్ష్యం ఏమైనా ఉందా, నర్సింగ్ సిబ్బంది,ఆయాలు ఇతర సిబ్బంది ప్రత్యక్ష, పరోక్ష పాత్రలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో ఆసుపత్రి పర్యవేక్షణా అధికారులు, పరిపాలనా అధికారులు దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని ఆదేశించినట్టు చెప్పారు. నివేదిక ఆధారంగా సంభందిత వైద్యా ధికారులు,సిబ్బంది పాత్ర గనుక ఉందని తేలితే ఇటువంటివి భవిష్యత్ లో పునరావృతం కాకుండా వివిధ క్రమశిక్షణ చర్యలతో పాటు క్రిమినల్ చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్, నగర పోలీసు కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వివిధ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు. ప్రసూతి వార్డును సందర్శించిన వారిలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ. డాక్టర్ మెహర్ కుమార్, ప్రసూతి వార్డు వైద్యులు ప్రొఫెసర్ ఐ.వాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.శ్యామల, గ్రేడ్ 1 నర్సింగ్ సూపరింటెండెంట్ సి. హెచ్.పద్మ, బి.సురేష్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక రంగంలో రాణించాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : విద్యార్థులు ప్రయోగాత్మక విద్యా విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రబీన్‌కుమార్ పాఢి అన్నారు. కళాశాలలో శుక్రవారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించి డాక్టర్ సి.వి. రామన్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. సైన్స్ అభివృద్ధి చెందు తున్న తరుణంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రతిభను కనబర్చడం అవసరమని అన్నారు. అధ్యాపకులు శ్రీనివాస్, దుర్యోధన, సంతోష్ కుమార్, శివకుమార్, నాగేశ్వర రావు, బృంధావన్, వరప్రసాద్, రాధ, సీతమ్మ, ఆనందరావు, శ్రావణి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఛైర్మన్ దక్కత క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో సైన్స్ డే నిర్వహించి, దైనందిన జీవితంలో సైన్స్ పాత్ర కీలకమైందని చిన్నారులకు వివరించారు. భారత వైజ్ఞానిక యోధుడు సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించుకునే సైన్స్ డే ఆదర్శంగా చిన్నారులు విజయాలను అందు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె సి పూరి, సురేఖ పట్నాయక్, సునీత, శంకర్, శ్రీధర్, శాంతి, యశోదలు పాల్గొన్నారు.

## రాపాకలో అన్నదానం కార్యక్రమం

విశాలాంధ్ర - పొందూరు : మండలంలోని రాపాక గ్రామంలో వరలక్ష్మి పేరంటాలు అమ్మవారి 5వ యాత్ర మహోత్సవాల సందర్భంగా శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ యాత్ర మహోత్సవాలు సందర్భంగా రెండో రోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది యాత్రికులు తరలివచ్చారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, ప్రసాదరావు, అప్పలరాజు, రామకృష్ణ, త్రినాధ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రామాలయ ప్రతిష్ఠోత్సవం

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలం లొద్దలపేట గ్రామంలో వెలసి యున్న రామా లయం శతజయంతి ఉత్సవాలు, ఆలయ ప్రతిష్ఠోత్సవ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. గ్రామస్తుల ఆధ్వర్యంలో వేద పండితులు పెంట వాసుదేవరావు శర్మ (గూడెం పంతులు) ఆధ్వర్యంలో రిత్వికులు, ఆల య అర్చకులు కవికొండల వాసు బాబు ఆధ్వర్యంలో వేకువ జాము నుండే పూజా కార్యక్రమాలు ప్రారంభ మైనయి. పంచలోక విగ్రహాల స్థానంలో మూలవిరాట్ లు ఏర్పాటు చేసేందుకు పూజాధి కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శుక్రవారం ఉత్సవాలు మొదలైనాయి.

## ప్రభుత్వ బడ్జెట్ ప్రగతికి సోపానమే

విశాలాంధ్ర - పొందూరు : ప్రభుత్వ తాజా బడ్జెట్ ద్వారా సూపర్ సిక్స్ మేనిఫెస్టో హామీలు అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరగడంతో 2025 -26 ప్రభుత్వ బడ్జెట్ ప్రగతికి సోపానాలౌతాయని డిగ్రీ కాలేజీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ సెమినార్ అభిప్రాయపడింది. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లో మూడు లక్షల ఇరవై రెండువేల 359 కోట్లకు చేరడం అలాగే వ్యవసాయ రంగానికి భారీ కేటాయింపులు పెరగడం అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఈసారి 48,340 కోట్లను కేటాయించడం పట్ల సెమినార్ సర్కార్కు అభినందనలు తెలిపాయి. సంక్షేమానికి పెద్ద పీట వేయడంతో పాటు పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధికి 18, 020 కోట్లు కేటాయింపులు, బీసీ సంక్షేమానికి 18,848 కోట్లు కేటాయింపులు అలాగే తల్లికి వందనం 2601 కోట్ల కేటాయింపుల్లో అద్భుతంగా ఉండడంతో రాష్ట్ర ప్రగతికి పరుగులు తీయించే విధంగా నిర్ణయం జరగడం పట్ల కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ ఉదయలక్ష్మి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ డాక్టర్ కంబావు సూర్యారావు, వైస్ ప్రిన్సిపల్ జీకే వాసుదేవరావు, ఎకనామిక్స్ కోఆర్డినేటర్ డి రవి,ఎం ఏ ఏ సి కోఆర్డినేటర్ శ్రీమతి శ్రీదేవి, అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడివలస ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పలు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శన చేశారు. సైన్స్ ఉపాధ్యాయులు గోపాలశెట్టి సాయికుమార్,రావాడ పాపారావులు విద్యార్థులచే ప్రదర్శింపజేసిన ఇది హత్య? భ్రమ? ప్రదర్శన ఆకట్టుకుంది. దీంతో పాటు ర్యాకెట్ ప్రయోగం, మణీ లాకర్ మిషన్ తదితర ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బల్ల కంటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఘనంగా సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర - హిరమండలం : మనిషి దైనందిన జీవితంలో సైన్స్ అనేది ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని, హిరమండలం మండల విద్యాశాఖ అధికారి, కె. రాంబాబు అన్నారు. శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా హిరమండలం కేజీబీవీ పాఠశాల వద్ద నిర్వహించిన, సైన్స్ ఎగ్జిబిషన్ను, ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా, సైన్స్ శాస్త్రవేత్తలు, ఆధునిక టెక్నాలజీని అందిస్తున్నారని ,నేటి విద్యార్థులు వీరికి వారసులుగా, సమాజానికి కొత్త, కొత్త ప్రయోగాల అందివ్వాలని ,ఎంఈఓ రాంబాబు సూచించారు. సైన్స్ గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవడం, ప్రశ్నించడం, ఎంతో అవసరం అని ఆయన అన్నారు. ప్రజల రోజువారి జీవితంలో సైన్సు పోషిస్తున్న పాత్రను, ప్రజలకు తెలియజేయాలని, సైన్సు అభివృద్ధికై, నేటి విద్యార్థులు మరింత, ముందుకు రావాలని ఆయన కోరారు. పాఠశాల స్థాయిలో, సైన్స్ పై ఆయ విద్యార్థులు, మరిన్ని ప్రయోగాలు చేపట్టాలని, ఆయన సూచించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఏర్పాటుచేసిన, సైన్స్ ప్రయోగాల స్టాల్స్ ను ,ఆయన ఆసక్తిగా తిలకించి, వీటిని ప్రయోగాత్మకంగా తయారుచేసిన, ఆయా విద్యార్థులకు, ఉపాధ్యాయులను, ఎంఈఓ రాంబాబు, అభినందించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్, ఎస్. కృష్ణవేణి,వీరి సిబ్బందితోపాటు, సిఆర్ఎంటి, టీ. ధనుంజయ్ రావు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ పై ప్రజల్లో వున్న అపోహలు తొలగించాలి

విశాలాంధ్ర - సాగర్‌నగర్ : బర్డ్ ఫ్లూ పై ప్రజల్లో వున్న అపోహలను తొలగించి వారిని చికెన్ కు దగ్గర చేసేందుకు కోళ్ల పరిశ్రమల నిర్వాహకులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా సాగర్ నగర్ దరి తాటిచెట్లపాలెం కూడలికి సమీపంలో శ్రీ వెంకటేశ్వర హేచరీస్, శ్రీనివాస చికెన్స్ అండ్ స్టాక్ పాయింట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత చికెన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మాంసాన్ని వండుకుని తినడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వాటిల్లవని ప్రజలకు అవగాహన కల్పించారు. చికెన్ పకోడీ, వేపుడు, ఉడకబెట్టిన గుడ్లు అందించారు. స్నాక్స్ రూపంలో సుమారు 500 కేజీల చికెన్, 2 వేలకు పైగా గుడ్లు అందించినట్లు నిర్వాహకులు బేవర మార్కండేయులు తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారులు బి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు కిట్లు వితరణ

### జనసేన ఉపాధ్యక్షులు బాలు

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో వెల్లంకి గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు, శుక్రవారం పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు గొలగాని గోవింద్ (బాలు,) చేతుల మీదగా విద్యార్థులకు పెన్నులు, జామెంట్రీ బాక్స్, ప్లాంక్స్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీను, కోరాయి సాయి, ఉప్పాడ కళ్యాణ్, చెన్నా రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సైన్స్ విజ్ఞాన ప్రదర్శన

విశాలాంధ్ర - పెదగంట్యాడ : 76వ వార్డు లో గల గిరీష్ విద్యానికేతన్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులు అనేక రకములైన విజ్ఞానాన్ని అందించే సైన్స్ పరికరాలు సుమారు 200 పైగా ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించారు. ఆక్వా ఫోనిక్స్ వ్యవసాయము, విద్యుత్ ప్రాజెక్టులు, గుండె పనితీరు పనిచేసే విధానము గల ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తల్లిదండ్రులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేశారు.

## పోలాకి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ

విశాలాంధ్ర-పోలాకి: పోలాకి ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి రామలిగేశ్వరరావు మరియు ప్రాజెక్ట్ అధికారి పి.మురళి శుక్రవారం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వివిధ రికార్డులును తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగుల రికార్డులును పరిశీలించి పని తీరు సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో డాక్టర్ శ్రీనాథ్ విస్తరణ అధికారి నల్లి రవికుమార్ శేఖర్ బాబు లక్ష్మి కృష్ణవేణి సోమేశ్వరి సి హెచ్ ఒ లు రమణమ్మ కుమారి సుజాత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ డే..రాజేంద్రప్రసాద్ వర్ధంతి

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రంలో గల కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో సైన్స్ డే వారోత్సవాలను ప్రిన్సిపల్ బిందు మాధవి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అలాగే బాబు రాజేంద్రప్రసాద్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాబు రాజేంద్రప్రసాద్, సివి రామన్ చిత్రపటాల వద్ద ఏవో రాణి పూలమాలలతో అలంకరణ చేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు సంతోష్ , శ్రావ్య విద్యార్థులకు సైన్స్ గురించి వివరించారు. సైన్స్ డే ముఖ్య ఉద్దేశం తెలియజేశారు. అనంతరం ఈ వారం జరిగే కార్యక్రమాలు గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యంగా సైన్స్ క్విజ్, డ్రాయింగ్, సైన్స్ ప్రయోగాలతో మంగళవారం ఎగ్జిబిషన్ ఉంటుందని తెలియజేశారు. ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, తల్లితండ్రులు, అందరూ పాల్గొంటారని కళ్యాణి స్కూల్ యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో...** మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బి. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి హెచ్ఎం మల్లేశ్వరరావు,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పూల మాలలు నివాళులర్పించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో... మండలంలోని ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆర్ఎస్ఎమ్ తనూజ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్, ప్రాజెక్టుల ప్రదర్శన, వ్యాస రచన,శాస్త్రవేత్తల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెప్పల రవి, మురళీప్రకాష్, అప్పలనరసమ్మ, కల్యాణి, రాజ్యలక్ష్మి, లక్ష్మి, తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు

### మండలంలో 5 కేంద్రాలు కేటాయింపు.. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

విశాలాంధ్ర - అనందపురం : నేటి నుంచి 13 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు నిర్వహించబడతాయని ఆర్ఐఓ మురళీధర్ తెలిపారు. మార్చి 3 నుంచి రెండో సంవత్సరం, పరీక్షలు నిర్వహి స్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనందపురం మండలంలో 5 కేంద్రాలు కేటాయించినట్లు అందులో పెద్దిపాలెం, శ్రీ భవిష్య జూనియర్ కళాశాల, బీపీవీకల్లాలు శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల, ఎస్సార్ కళాశాల, ఈస్ట్రన్ విశాఖ కళాశాల, శశి కళాశాల బోయపాలెం, లో పరీక్షలు నిర్వహిస్తున్నాము అని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఉంటుందని, మాస్ కాపింగ్ జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు కేంద్రాల వద్ద చేసామని, 144 సెక్షన్ తో పోలీస్, భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా అశోక్ కుమార్ పదవీ విరమణ కార్యక్రమం

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని మద్ది జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కొల్లు అశోక్ కుమార్ స్వచ్ఛంగా పదవి విరమణ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ రాంబాబు ముఖ్య అదిథి గా పాల్గొని అశోక్ కుమార్ దంపతులను సాలువాతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోక్ కుమార్ సేవలను ఆయన కొనియాడారు. ఆయన పదవి విరమణ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మా తల్లిదండ్రులు సహ ఉపాధ్యాయులు గతంలో పనిచేసిన పాఠశాలలో ఉపాధ్యాయులు బంధుమిత్రులు ఎంతో ఘనంగా ఆయనకి ప్రత్యేక సన్మాన కార్యక్రమాలు ఎవరికి వారిగా చేశారు యుటిఎఫ్ నాయకులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహా ఉపాధ్యాయులు ఎర్రయ్య అప్పారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి, సంక్షేమానికి బడ్జెట్ ప్రాధాన్యత

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ పై ఫిష్ కాన్ రాష్ట్ర సలహా దారులు ఆవల రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. ఆవల రమేష్ మాట్లాడుతూ, "ఈ బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి, ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ముఖ్యంగా 'సూపర్ సిక్స్' పథకాల కింద తల్లికి వందనం, అన్నదాత సుఖిభవ, మత్స్యకార భరోసా, పెన్షన్లకు కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం" అని అన్నారు. అదనంగా, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేయడం, రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి సాధించేందుకు అవసరమైన రంగాలకు నిధులు కేటాయించడం సంతోషకరమని పేర్కొన్నారు. "ప్రతి పౌరుడి జీవితంలో అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రభుత్వం బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తోంది" అని కొనియాడారు.

## సాంకేతిక విద్యావిధానంలో మార్పులు అవసరం

### సెంచురిన్ యూనివర్శిటీ ఛాన్సలర్ అచార్య జి.యస్.యన్. రాజు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఉన్నత విద్యావిధానంలో సమూల మార్పులు అవసరమని, ముఖ్యంగా సాంకేతిక విద్యలో ప్రాక్టికల్ నైపుణ్యం పెంచాలని సెంచురిన్ యూనివర్సిటీ ఛాన్సలర్అచార్య జి.యస్.యన్. రాజు అన్నారు. .స్వర్గీయ ఆచార్య తుమ్మల వేణుగోపాలరావు ఉన్నత వ్యక్తిత్వం, ప్రేరణ కలిగించే ప్రసంగాలు, ప్రగతిశీల ఉద్యమకారులుగా అందరి ప్రశంసలు పొందారన్నారు.ఆచార్య తుమ్మల వేణుగోపాలరావు 97వ జయంతి సందర్భముగా ఫోటో ఆవిష్కరణ , లిభారతదేశ ఉన్నతవిద్య - భవిష్యత్తులి అనే అంశంపై చర్చ శుక్రవారం అల్లూరి విజ్ఞాన కేంద్రము దాబాగార్డెన్స్ లో జరిగింది.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ ఛైర్మన్ అచార్య కె.యస్. చలం మాట్లాడుతూ విద్యా విధానం సమూల మార్పులు అవసరమని, దేశ, ప్రపంచ స్థాయిలో అన్ని వర్గాలకులో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మూడు లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లిపోతున్నారని అన్నారు.త్రి బాషా విధానం పేరిట హిందీ పేరుతో సంస్రృత బాష రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏయు మాజీ రిజిస్ట్రార్ అచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రైవేటు యూనివర్సిటీ లపై నియంత్రణ అవసరం అన్నారు. సాఫ్ట్వేర్ కోర్సులే కాకుండా అన్ని కోర్సులకు మీద ప్రాధాన్యంత ఉండాలన్నారు.ఉచిత విద్యా, వైద్యం ప్రభుత్వం అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ్ రావు, డా? వి. కృష్ణమూర్తి, డాక్టర్ నళిని ,స్వతంత్ర కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేణు మాస్టారు స్మృతులు అనే పుస్తక ఆవిష్కరణ జరిగింది.

## దీపం పథకం అమల్లో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - విశాఖ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దీపం -2 పథకం అమల్లో మరింత అప్రమత్తంగా ఉంటామని, సబ్సిడీ నగదు వెనువెంటనే లబ్దిదారుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థితిగతులపై సమీక్షించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్రవారం సాయంత్రం అమరావతి నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో స్థానిక కలెక్టరేట్ వీసీ హాలు నుంచి భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఇక్కడ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు గురించి వివరించారు. జిల్లాలో దీపం పథకం ద్వారా అర్హులైన అందరికీ సకాలంలో రాయితీ నగదు జమ చేస్తున్నామని, అక్కడక్కడ తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాగునీరు అందిస్తామని, దానికి తగిన కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్తామని పేర్కొన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల ఏర్పాటు నిమిత్తం అవసరమైన భూములను గుర్తిస్తామన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ. సర్వేను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఆహారం, తాగునీరు కలుషితం కాకుండా, వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వీసీలో జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

విశాలాంధ్ర - ఆనందపురం : కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందినట్లు ఆనందపురం పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళిత ఉత్తరప్రదేశ్ లో జరుగుతున్న కుంభమేళాలో పాల్గొనడానికి వెళ్తున్న భక్తుల బస్సు ఆనందపురం మండలంలోని గండిగుండం జాతీయ రహదారిపై ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో ఐదుగురు ప్రయాణికులు లో తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి ప్రాంతానికి చెందిన 30 మంది ప్రయాణికులు ఒక బస్సును బుక్ చేసుకుని కుంభమేళాకు వెళ్తున్నారు. బస్సు గండిగుండం వద్దకు చేరుకునేసరికి ముందుగా వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేయబోయి వెనుక నుంచి లారీని బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో గాయపడిన లక్ష్మీదేవి(60), ను కేజీహెచ్ కు తరలించారు. శుక్రవారం ఉదయం చికిత్స పొందుతూ లక్ష్మీదేవి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. లక్ష్మీదేవి భర్త నారాయణరావు ఫిర్యాదు మేరకు ఈ కేసును ఆనందపురం సి ఐ చింత.వాసు నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - పెదగంట్యాద : తెలంగాణ తొలి అమరుడు, సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చిత్ర నిర్మాణ కమిటీ సమావేశం ఉక్కు నగరం లోని సీ భవన్ లో శుక్ర వారం ఆర్.నరసింహా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో వక్తలు మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు, సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర పై చిత్ర నిర్మాణం జరుగుతుందని అన్నారు ,వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా భూస్వాముల ను ఎదిరించిన ఆయన పోరాట స్ఫూర్తిని తీసుకొని చిత్ర నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు . అనంతరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్ని కయ్యింది . గౌరవ అధ్యక్షులుగా ఎన్. కుమార స్వామి, సలహా దారులుగా ఎన్. వీరేశం, జి.ఆనంద్ ,బి.గణేష్ ,టి.ప్రభాకర్ ,ఆర్ .నరసింహా, చైర్మన్‌గా బి.వెంకటేశ్వర్లు. వైస్ చైర్మన్‌లుగా జి.మల్లేశం,జె.శ్రవణ్ కుమార్, ఎం.అప్పల రెడ్డి, కన్వీనర్‌గా ఎస్. బలరాం, కో కన్వీనర్లు గా జి. చంద్ర కిరణ్ ,ఎన్. నర్సింగరావు, ఏ.రెడ్యానాయక్ , ప్రచార కార్యదర్శులుగా వి.సహదేవ్, రాథోడ్, సి. హెచ్. రవి కుమార్ తో పాటు మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.